RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 216 ఆదివారం, ఆగస్టు 16, 2026, పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

# పోటీ పరీక్షలకు ఫ్రీ ఆన్‌లైన్ కోచింగ్..

## గుడ్‌న్యూస్ చెప్పిన ప్రధాని మోదీ

**ఢిల్లీ:** దేశ యువతకు ప్రధాని మోదీ శుభవార్త చెప్పారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు.. ఉచితంగా ఆన్‌లైన్ కోచింగ్ అందించనున్నట్లు తెలిపారు. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో పాటు ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, విద్యావేత్తల సేవలను ఉపయోగించుకోనున్నట్లు వెల్లడించారు. యువత తమ కుటుంబాలకు దూరంగా వెళ్లకుండా నాణ్యమైన కోచింగ్ పొందే అవకాశం కల్పించడమే లక్ష్యమన్నారు. ఇక జనగణనలో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చిన మోదీ.. దేశంలో మావోయిస్టు హింస, నక్సలిజంపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు.భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వేదికగా ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. దేశ యువతకు కీలక ప్రకటన చేశారు. దేశంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే



అభ్యర్థుల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రకటించారు. కోచింగ్ సెంటర్లకు వెళ్లేందుకు మధ్యతరగతి, పేద కుటుంబాలు భారీగా ఖర్చు చేయాల్సి వస్తోందని పేర్కొన్న ప్రధాని మోదీ.. వారిపై ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

పోటీ పరీక్షల కోచింగ్ విషయంలో విద్యార్థులు, వారి కుటుంబాలపై పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడిని ప్రధాని మోదీ ప్రస్తావించారు. తమ పిల్లలను కోచింగ్ సెంటర్‌కు పంపించకపోతే వారు వెనుకబడిపోతారనే భావన తల్లిదండ్రుల్లో ఏర్పడుతోందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పలు పోటీ పరీక్షల కోచింగ్ కోసం కుటుంబాలు రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని.. ఆ భారాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. చదువుల కోసం యువత.. వారి కుటుంబాలకు దూరంగా వెళ్లాల్సిన పరిస్థితి కూడా తగ్గాలని అభిప్రాయపడ్డారు.దేశంలో ఇప్పటికే ఉన్న డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఉపయోగించుకుని ఫ్రీ ఆన్‌లైన్ కోచింగ్ అందించేందుకు చెప్పారు.

### తెలంగాణలో సంక్షేమమే

# మా ప్రభుత్వ లక్ష్యం

**: సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, ఆగస్టు 15:** సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం తమది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గోల్కొండ కోటపై సీఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ద్దేశించి ప్రసంగిస్తూ.. ఈ ప్రభుత్వ 32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోందని.. తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నామన్నారు. వ్యవసాయాన్ని పండగ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి.. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టామన్నారు. రైతు భరోసా కింద రూ.36వేల కోట్లు పెట్టుబడి సాయం అందించామని చెప్పారు. అలాగే, రైతు సంక్షేమం కోసం రూ.లక్షా 70వేల కోట్లు, రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని వివరించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రికార్డులు సృష్టించిందని తెలిపారు.

### నిరుపేదలకు రేషన్ కార్డుల్లో

# విప్లవాత్మక మార్పులు

**: మంత్రి ఉత్తమ్ కుమార్**




**సంగారెడ్డి, ఆగస్టు 15:** తెలంగాణలో ఇస్తున్నట్లు దేశంలో ఎక్కాడా కూడా సన్నబియ్యం పంపిణీ జరగడం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సంగారెడ్డిలో నిర్వహించిన కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. 3.42 కోట్ల మందికి రూ.14800 కోట్లతో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. దీ=ూ ప్రభుత్వంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉంటే.. వాటిని 2.80 కోట్లకు పెంచామని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు.. నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. దీ=ూ పార్టీలోని నేతలు పదే పదే అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ, సుందిళ్ల నుంచి చుక్క నీరు తీసుకోకుండా దేశంలోనే ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణలో పండించామన్నారు. వరి కొనుగోళ్లలో రూ.90 వేల కోట్లు.. రైతుల ఖాతాల్లో వేశామని అన్నారు. ఈరోజు సంగారెడ్డి చరిత్రలోనే కాదు, తెలంగాణ చరిత్రలోనే ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోనుందన్నారు.తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని మంత్రి విమర్శించారు.

### స్వాతంత్ర్య దినోత్సవం వేళ సీఎం రేవంత్

# 420 మాటలు మాట్లాడారు

**: మాజీ మంత్రి హరీశ్ రావు..**

**సిద్దిపేట:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఖండించారు. ఈరోజు (శనివారం) సంగారెడ్డిలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. దేశంలో స్వాతంత్ర్య దినోత్సవం రోజునా చిల్లర మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రి మరొకరు ఉండరని విమర్శించారు. సిద్దిపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి హరీశ్ రావు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు సాయంత్రం 4:20 గంటలకు ప్రసంగం ప్రారంభించి



420 మాటలు మాట్లాడారని మండిపడ్డారు. ఆయన తన ప్రసంగంలో ఉమ్మడి మెదక్ జిల్లా గురించి ఒక్క మాటా మాట్లాడలేదని ధ్వజమెత్తారు. రేవంత్ చేతకానితనం వల్లే సింగూరు ఖాళీ అయిందని ఆరోపించారు. కామారెడ్డి జిల్లాకు మంచినీళ్లు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి బాగుపడాలని గత ప్రభుత్వం సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులను ప్రారంభిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని మూలన పడేసిందని నిప్పులు చెరిగారు.జహీరాబాద్‌లో బసవేశ్వర విగ్రహం ప్రారంభించి ఏడాది అయిందని, ఆ రోజు ఇచ్చిన హామీలు ఒక్కటైనా అమలయ్యాయా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. సంగారెడ్డి జిల్లాలో ఈ మూడేళ్లలో ఒక్క రోడ్డు అయినా వేశారా? అని నిలదీశారు. గత ప్రభుత్వ హయాంలో 6 లక్షలకు పైగా రేషన్ కార్డులు ఇచ్చారని అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని, కానీ నేడు సంగారెడ్డిలో రేషన్ కార్డులు ఇవ్వలేదని చెబుతున్నారని ఆగ్రహించారు. నిస్సిగ్గుగా అబద్ధాలు మాట్లాడే రేవంత్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహిస్తే రేవంత్ నియామక పత్రాలు ఇచ్చారని ఎద్దేవా చేశారు.

### ప్రజల అవసరాలే పరమావధిగా

# పాలన సాగిస్తున్నాం

**: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..**

**ఖమ్మం:** తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కాలయాపన చేసిందని విమర్శించారు.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం



ఇస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని భట్టి చెప్పుకొచ్చారు. విద్యా రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రైతు భరోసాతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

### చరిత్ర తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తును

# నిర్మించగలరు

**: కవిత**



**హైదరాబాద్, ఆగస్టు 15:** చరిత్రను తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తును చక్కగా నిర్మించగలరని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అన్నారు. టీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ... బ్రిటీష్ పాలనలో జరిగిన అఘాయిత్యాలు, విభజించి పాలించిన విధానం అందరికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రెండు ప్రపంచ యుద్ధాలకు భారతీయులను సైనికులుగా వాడుకొని ఎంతో మంది చావులకు కారణమయ్యారని మండిపడ్డారు. బ్రిటీష్ వాళ్లు వచ్చిన తర్వాతే కుల వ్యవస్థ మరింత పెరిగిందని వ్యాఖ్యానించారు. అడవుల్లో ఉండే ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారన్నారు.బ్రిటీష్ పరిపాలన పోయినప్పటికీ వాళ్ల ఆలోచనా విధానాన్నే ఇప్పటికీ అమలు చేస్తున్నారని కవిత విమర్శించారు. ఇంగ్లీష్ మాట్లాడిన వాళ్లే గొప్ప అన్నట్లుగా చూస్తున్నారని.. తెలుగు భాష మాట్లాడితే తక్కువ చేసి చూస్తున్నారని మండిపడ్డారు. 'తెల్ల తోలు గొప్ప, నల్ల తోలు కాదన్నట్లుగా ప్రచారం చేసి మనలో మనల్ని శత్రువులను చేశారు'

### యుద్ధ నౌకలతో హర్మూజ్‌ను సొంతం చేసుకోలేరు..

# ట్రంప్ వ్యాఖ్యలకు ఇరాన్ కౌంటర్



**అమెరికా:** హర్మూజ్ జలసంధి పై పూర్తి నియంత్రణ అమెరికా దేనని ఆ దేశ అధ్యక్షుడుడొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ ఖండించింది. హర్మూజ్ జలసంధి ఎప్పటికీ తమ నియం త్రణలోనే ఉంటుందని, దానిని ఎవరూ ఆక్రమిం చుకోలేరని పేర్కొన్నది. హర్మూజ్‌ను మూసి ఉంచాలా..? తెరవాలా..? అనేది తమ నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్‌స్పష్టంచేశారు.యుద్ధ నౌకల మోహరింపు ద్వారా జలసంధిని స్వాధీనం చేసుకోలేరని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. అగ్రరాజ్యం తన భ్రమలను విడిచిపెట్టి.. ఓటమిని అంగీకరించే వరకు హర్మూజ్‌పై ఇరాన్ దిగ్బంధనాన్ని అమలు చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. తాము బెదిరింపులకు భయపడబోమని సైనిక ప్రదర్శనలకు లొంగబోమని స్పష్టంచేశారు. హర్మూజ్ ద్వారా నౌకలు స్వేచ్ఛగా ప్రయాణిస్తున్నాయని అమెరికా చెబుతున్న మాటల్లో నిజం లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు.గతంలో మాదిరిగానే జలసంధి పూర్తిగా తమ నియంత్రణలోనే ఉందన్నారు. తమ సాయుధ దళాల అనుమతి లేకుండా ఏ వాణిజ్య నౌక కూడా ఈ మార్గంలో ప్రయాణించబోదని స్పష్టంచేశారు. హర్మూజ్ విషయంలో అమెరికా తప్పుడు అంచనాలు వేస్తోందన్నారు. యుద్ధంలో ఇరాన్‌ను ఓడిస్తామని, సమావేశంలో ట్రంప్

# అమరావతిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సీఎం చంద్రబాబు**

**అమరావతి:** ఏపీ రాజధాని అమరావతిలో 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వేడుకలకు హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్యానికి జాతీయ జెండా ప్రతీక.. ఆత్మగౌరవానికి ప్రతిబింబమన్నారు చంద్రబాబు. జాతీయ జెండా ఐక్యతకు చిహ్నం.. భవిష్యత్‌కు మార్గదర్శకమని వ్యాఖ్యానించారు. దేశానికి స్వాతంత్ర్యం ఒక్క రోజులో, ఒకరి పోరాటంతో రాలేదన్నారు. ఎన్నో దశాబ్దాల పోరాటం.. ఎన్నో తరాల ఉద్యమంతో వచ్చిందన్నారు ముఖ్యమంత్రి.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాయపూడి పరేడ్ గ్రౌండ్స్‌లో తొలిసారిగా నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం రాష్ట్ర ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఎంతోమంది మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా



దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు చంద్రబాబు. దేశ, రాష్ట్ర భవిష్యత్తును గొప్పగా నిర్మించడమే మహనీయుల త్యాగాలకు నిజమైన నివాళి అని వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరి చేతిలో జాతీయ జెండా ఉండాలి.. గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలన్నారు. స్వాతంత్ర్య సమరంలో తెలుగు నేలకు ముఖ్య పాత్రం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ దేశం మనకు హక్కులు, గుర్తింపు, గౌరవం ఇచ్చిందనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు.ప్రతి పౌరుడు 'నా దేశం, నా బాధ్యత' అని ముందుకుసాగాలన్నారు ముఖ్యమంత్రి. 'దేశం నాకు ఏం చేసిందని కాదు.. దేశానికి నేను ఏం చేయగలను' అని ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ 2047 నాటికి వికసిత్ భారత్-స్వర్ణాంధ్ర సాకారం చేయాలన్న లక్ష్యంలో భాగస్వామ్యం అవ్వాలన్నారు. 100 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకోనే నాటికి దేశం, రాష్ట్రం వికాసం నుంచి వైభవం వైపు ముందుకుసాగాలని ఆకాంక్షించారు. స్వర్ణాంధ్ర సంకల్పంతో ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ వన్‌గా నిలిపేందుకు అందరం కలిసి ఐక్యంగా ముందుకు సాగాలన్నారు.. వచ్చే 20 ఏళ్లు కష్టపడి పనిచేయాలన్నారు.ఆంధ్రప్రదేశ్‌కు ఎన్నోసార్లు సవాళ్లు, సంక్షోభాలు ఎదుర్కొన్నాయని.. గత పాలకులు ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారన్నారు చంద్రబాబు. 2024 ఎన్నికల్లో కూటమికి రాష్ట్ర ప్రజలు అద్భుత విజయాన్ని అందించారని.. కూటమి ప్రభుత్వ పాలనలో విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగు వేస్తున్నామన్నారు.

# భూ తల్లికి విషపు సూది

# ప్రజల ప్రాణాలతో చెలగాటం

- బోరు కేసింగ్ పైపులతో భూగర్భంలోకి విష రసాయనాలు..
- పంట భూములు సర్వానాశనం.. తాగునీరు విషతుల్యం
- దివ్య శక్తి పేపర్ మిల్లు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి..
- మిల్లును సీజ్ చేయకపోతే ఉద్యమం తప్పదు
- కొందుర్గు గ్రామ యువకుడు జిల్లెల జోసెఫ్ తీవ్ర హెచ్చరిక..







**కొందుర్గు, ఆగస్టు 16 ( తెలంగాణ దైలి న్యూస్:** దివ్య శక్తి పేపర్ మిల్లు యాజమాన్యం అరాచకం: భూగర్భంలోకి కాలుషిత నీరు వదులుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం, రంగా రెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రం సమీపంలో ఏర్పాటుచేసిన దివ్య శక్తి పేపర్ మిల్లు యాజమాన్యం అరాచకాలు రోజురోజుకూ హద్దుమీరుతున్నాయి. ప్రాంతీయ ప్రజల ఆరోగ్యాన్ని, రైతాంగ భవిష్యత్తు ను పూర్తిగా పణంగా పెడుతూ ఈ పరిశ్రమ తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది. ఫ్యాక్టరీ నుండి ప్రతి రోజూ వెలువడే ప్రమాదకరమైన, విషపూరిత రసాయన వ్యర్థ నీటిని శుద్ధి చేసేందుకు వ్యర్థ నీటి శుద్ధి ప్లాంట్లను వాడకుండా నిబంధనలను కాగితాలకే పరిమితం చేసింది. విద్యుత్ బిల్లులు, నిర్వహణ ఖర్చులు తగ్గించుకోవడమే ధ్యేయంగా పెట్టుకున్న యాజమాన్యం, ఏకంగా బోరికేసింగ్ పైపుల ద్వారా కాలుషిత నీటిని భూగర్భంలోకి నేరుగా పంపిస్తూ తీవ్ర దారుణానికి ఒడిగడుతోంది. ఈ ఘోర పర్యావరణ నేరంపై కొందరు గమ యువకుడు జిల్లెల జోసెఫ్ ఘాటుగా స్పందించారు. కంపెనీ యాజమాన్యం వహిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. లాభాపేక్షే పరమావధిగా వ్యవహరిస్తూ, స్థానిక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మిల్లు యాజమాన్యం తీరుపై అగ్నిగోళమయ్యారు. భూగర్భంలోకి విషపూరిత రసాయనాలు నేరుగా ఇంకిపోవడం వల్ల కొందుర్గు మరియు దాని పరిసర ప్రాంతాల్లోని భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమై విషతుల్యంగా మారుతున్నాయని జిల్లెల జోసెఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల చుట్టుపక్కల వేలాది ఎకరాల వ్యవసాయ భూములు తమ సారాన్ని కోల్పోయి చౌడు భూములుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాలుషిత నీటి ప్రభావంతో పండిన పంటలు దెబ్బతినడమే కాకుండా, భవిష్యత్తులో ఈ నేలల్లో ఏ పంటా పండని పరిస్థితి ఏర్పడి రైతాంగం కోలుకోలేని దెబ్బ తింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు పరిసర గ్రామాల ప్రజలు తాగునీటి కోసం ఉపయోగించే బోర్లు, బావుల్లోకి కూడా ఈ రసాయన వ్యర్థాలు చేరి నీరు రంగు మారి దుర్వాసన వస్తోందని స్థానికులు తీవ్ర భయాందోళనలు వ్యక్తపరుస్తున్నారు. ఈ కలుషిత నీటిని తాగడం వల్ల తీవ్రమైన చర్మ వ్యాధులు, క్యాన్సర్, మూత్రపిండాల వ్యాధులు ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు వణికిపోతున్నారు.

దివ్య శక్తి పేపర్ మిల్లు చేస్తున్న ఈ అక్ర మాలపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, రెవెన్యూ, జిల్లా యంత్రాంగం సంబంధిత ఉన్నతా ధికారులు తక్షణమే స్పందించాలని జిల్లెల జోసెఫ్ డిమాండ్ చేశారు. అధికారులు ఆలస్యం చేయకుండా వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, భూగర్భంలోకి నీటిని పంపేందుకు ఏర్పాటు చేసిన అక్రమ బోరికేసింగ్ పైపులను సీజ్ చేయాలని స్పష్టం చేశారు. పర్యావరణ చట్టాలను బొందపెట్టి ప్రజల ప్రాణాలను ముప్పులోకి నెట్టిన యాజమాన్యంపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి ఫ్యాక్టరీని తక్షణమే మూసివేయాలని కోరారు. బాధితులైన రైతులకు, గ్రామస్తులకు తక్షణమే న్యాయం చేయకపోతే, అధికారుల నిర్లక్ష్యంపై కంపెనీ అరాచకాలపై బాధితులను, ప్రజాసంఘాలను సమీకరించి నియోజకవర్గ స్థాయిలో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జిల్లెల జోసెఫ్ హెచ్చరించారు.

# సర్వేలో తేలిన అక్రమానికి

# గురైన పది గుంటల భూమి

- బాధితుడి భూమిలో సిమెంట్ కంచెను వెంటనే తొలగించాలి.
- ఎస్పీ హామీలతో ముట్టడి వాయిదా... పోరాటం విరమించేది లేదు
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. వెంకటయ్య



**పూడూర్, ఆగస్టు 16 ( తెలంగాణ దైలి న్యూస్ ):** భూమి పోయిందని న్యాయం కోసం పోలీసులను ఆశ్రయిస్తే, బాధితుడైన దళిత రైతుపైనే కేసు పెడతారా? ఇదేమి న్యాయం?" అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. వెంకటయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పూడూర్ మండలం సోమనగుర్తి గ్రామానికి చెందిన దళిత రైతు జైదుపల్లి నర్సిములు భూపోరాటం విజయం సాధించిన నేపథ్యంలో శనివారం ఆయన ప్రజా సంఘాల నాయకులతో కలిసి మాట్లాడారు. మండల కొలతల అధికారి (సర్వేయర్) నిర్వహించిన అధికారిక భూమి కొలతల్లో ఏసిఈ టైర్స్ యాజమాన్యం నర్సిములుకు చెందిన పది గుంటల భూమిని అక్రమంగా ఆక్రమించినట్లు తేటతెల్లమైందని వెంకటయ్య తెలిపారు. భూమి ఆక్రమణకు గురైందని నిర్ధారణ అయిన తర్వాత కూడా నర్సిములుపై నమోదు చేసిన ముందస్తు సమాచార నివేదిక (ఎఫ్.ఐ.ఆర్) కేసును ఇంకా ఎలా కొనసాగిస్తారని ప్రశ్నించారు. తక్షణమే ఆ అబద్ధపు కేసును రద్దు చేయాలని, భూమి ఆక్రమణపై ఫిర్యాదు చేస్తే బాధితుడినే నిందితుడిగా మార్చిన పోలీసుల తీరుపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఉప తనిఖీ అధికారి (ఎస్సై) భరత్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలి చన్‌గోముల్ ఉప తనిఖీ అధికారి భరత్ కుమార్ రెడ్డి వ్యవహార శైలిపై జరుగుతున్న దర్యాప్తును వేగవంతం చేయాలని ఎం. వెంకటయ్య డిమాండ్ చేశారు. దర్యాప్తును నిష్పక్షపాతంగా పూర్తి చేసి, అధికారి తప్పిదం తేలితే వెంటనే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పది గుంటల దళిత రైతు భూమిని ఆక్రమించిన ఏస్ టైర్స్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుని, వెంటనే కేసు నమోదు చేయాలి. నర్సిములు భూమిలో అక్రమంగా ఏర్పాటు చేసిన సిమెంట్ కంచెను వెంటనే తొలగించి, భూమిని బాధితుడికి అప్పగించాలి. జిల్లా నిరోధక అధికారి (ఎస్పీ) స్నేహ మెహ్రా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని కాపాడాలి. సమస్య పరిష్కారానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సానుకూలంగా స్పందించి, చర్చలకు పిలవడంపై ప్రజా సంఘాల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఎస్పీ ఇచ్చిన హామీల మేరకు తలపెట్టిన జిల్లా నిరోధక అధికారి కార్యాలయ ముట్టడిని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అయితే, "ఇది ముట్టడి వాయిదా మాత్రమే... పోరాట విరమణ కాదు!" అని వెంకటయ్య హెచ్చరించారు. ఎస్పీ హామీలు కాగితాలకే పరిమితమైతే, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడిగా మరింత ఉధృతమైన భవిష్యత్ ఉద్యమాన్ని నిర్మిస్తామని స్పష్టం చేశారు. నర్సిములుకు పూర్తి స్థాయి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని తేల్చి చెప్పారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం వివిధ సంఘాలనాయకులుతదితరులు పాల్గొ న్నారు.

## మాదారం గ్రామంలో ఘనంగా

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పరిగి, ఆగస్టు 16 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** స్వాతంత్ర్య సమర యోధుల పోరాట కృషి ఫలితమే నేడు మనమందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామని వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు, పరిగి మండలం మాదారం గ్రామ సర్పంచ్ బోయిని రాములు తెలిపారు. శనివారం 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మాదారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు



ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ బోయిని రాములు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ బోయిని రాములు మాట్లాడుతూ... ఎందరో మహానుభావుల త్యాగాల వల్ల మనకు స్వాతంత్ర్యం సిద్ధించిం దని, వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధికి గ్రామస్థులందరూ కలిసికట్టు గా కృషి చేయాలని, సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా చూస్తామని ఆయన పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం మహేందర్,ఉప సర్పంచ్, పంచాయతీకార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల ఆశయ సాధనకు

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి





- ఖుదావంద్ పూర్ సర్పంచ్ మోడే యాదయ్య

**పరిగి, ఆగస్టు 16 ( తెలంగాణ దైలి న్యూస్ )** నేటి యువత స్వాతంత్ర సమరయోధుల ఆశయ సాధనకు కృషి చేయాలని పరిగి మండలం ఖుదావంద్ పూర్ సర్పంచ్ మోడే యాదయ్య కోరారు. శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామపంచాయతీ వర్కర్లకు బట్టలు, షూస్, జౌస్, యూనిఫాం, జాకెట్లను పంపిణీ చేసి వారిని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఎస్ఐఆర్ కార్యక్రమంలో అంకితభావంతో నిరంతరం పనిచేసిన బిఎల్ఏ లను గ్రామ పెద్దల సమక్షంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మోడే యాదయ్య మాట్లాడుతూ.. మహనీయుల త్యాగాల ఫలంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి అడుగుజాడల్లో నడుస్తూ గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, బిఎల్ఏలు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ?ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వై. నర్సింలు, పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, వార్డ్ మెంబర్లు వై. యాదయ్య, ఎం. రామచంద్రయ్య, ఎర్రోళ్ల అంజి, పరిగి లక్ష్మమ్మ, కావలి పద్మమ్మ, బేకరీ వెంకటమ్మ, ఎర్రోళ్ల యాదమ్మ, హెచ్ఎం సాయిలు, ఉపాధ్యాయుల బృందం, మాజీ సర్పంచులు, వివిధ సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## లాల్ సింగ్ తండాలో ఘనంగా

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



- జెండా ఆవిష్కరించిన సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్
- విద్యార్థులకు ఉచిత యూనిఫారాలు, షూస్ పంపిణీ

**కుల్కచర్ల, ఆగస్టు 16 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** వికారాబాద్ జిల్లా, కుల్కచర్ల మండల పరిధిలోని లాల్ సింగ్ తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. వేడుకల అనంతరం స్థానిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా యూని ఫారాలు, షూస్ పంపిణీ చేశారు. అలాగే, 'గురు శ్రీను బ్రిక్స్ ఇండస్ట్రీస్' కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇండస్ట్రీస్ చైర్మన్ లక్ష్మణ్ నాయక్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో పంచాయతీ కార్యదర్శి వరుణ్ కుమార్, వార్డు సభ్యులు శివమ్మ, శాంతి బాయి, చంప్లీ బాయి, చైర్మన్ శాంతమ్మ, చెన్నమ్మ, ఆశా వర్కర్ అంజమ్మ, పాఠశాల హెచ్ఎం ఆస్మా, ఉపాధ్యాయురాలు నాగమణి, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్, గోపాల్ నాయక్ పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామస్థులు, నాయకులు శంకర్ నాయక్, గోపాల్ నాయక్, రాజు నాయక్, తులసి రామ్ నాయక్, లోక్య నాయక్ తదితరులతో పాటు యువజన సంఘాల నాయకులు, తండా వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిగి గాంధీ చౌక్‌లో ఘనంగా

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పరిగి, ఆగస్టు 16 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** పరిగి పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పరిగి పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. "దేశమే ముందు -- దేశ ప్రజలే కుటుంబం" అనే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. భారతదేశం కేవలం ఒక భౌగోళిక సరిహద్దు కాదని, అది మన గర్వం, బాధ్యత మరియు భవిష్యత్తు అని పేర్కొన్నారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన "వికసిత్ భారత్" సంకల్ప సాధనలో ప్రతి భారతీయుడు భాగస్వామ్యం కావాలని, మన దేశాన్ని మరింత శక్తివంతమైన, స్వావలంబన కలిగిన అభివృద్ధి చెందిన దేశంగా నిర్మించుకోవాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ఇతర బీజేపీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ... దేశభక్తిని ప్రతి ఒక్కరూ తమ రక్తంలోనే పెంపొందించుకో వాలని, భారత మాతను గుండెల్లో నిలుపుకొని వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై సరికొత్త రికార్డులను సృష్టిస్తోందని, సంక్షేమం మరియు అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కొనియాడారు. ఈ జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన బిజెపి కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ, అందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ, మండల నాయకులు, వివిధ విభాగాల మోర్చా ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల వార్డెన్ బసప్పకు బెస్ట్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అవార్డు



**చౌడాపూర్, ఆగస్టు 16 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల పరిది లోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ బసప్ప జిల్లా స్థాయిలో ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందారు. స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయన అందించిన అద్భుత సేవలకు గాను రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మక "బెస్ట్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్" అవార్డు లభించింది. వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పరిగి ఎమ్మెల్యే చేతుల మీదుగా బసప్ప ఈ అవార్డును స్వీకరించారు. విద్యార్థుల సంక్షేమం, క్రమశిక్షణ, వసతి సౌకర్యాల మెరుగుదల మరియు విద్యాభివృద్ధి కోసం ఆయన చూపుతున్న అంకితభావానికి నిదర్శనంగా ఈ పురస్కారం నిలిచింది. బసప్పకు ఈ గౌరవం దక్కడంతో కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల ఖ్యాతి పెరిగిందని సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# శివారెడ్డిపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**దోమ, ఆగస్టు 16 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** వికారాబాద్ జిల్లా దోమ మండలం శివారెడ్డి పల్లి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రముఖుల సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం సమర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. మహనీయుల త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

గ్రామాభివృద్ధికి, దేశ పురోగతికి యువత ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు గ్రామ యువకులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### మీరు మార్కెట్‌లో కొంటున్నది అసలైన పనీర్ అనుకుంటున్నారా ఇది తెలుసుకోవాల్సిందే



పనీర్ భారతీయుల ఆహారంలో ముఖ్యమైన భాగంగా మారింది. ముఖ్యంగా శాకాహారులు ప్రోటీన్ కోసం పనీర్‌ను ఎక్కువగా తీసుకుంటుంటారు. అయితే మార్కెట్లో అసలైన పాలతో తయారైన పనీర్‌కు బదులుగా దాని రూపాన్ని, రుచిని పోలి ఉండే అనలాగ్ పనీర్ కూడా అందుబాటులోకి వచ్చింది. తక్కువ ఖర్చుతో తయారు చేయడం, ఎక్కువ కాలం నిల్వ ఉండేలా చేయడం కోసం తయారయ్యే ఈ ప్రత్యామ్నాయ పనీర్‌లో వెజిటబుల్ ఫ్యాట్స్, పాల ఘనపదార్థాలు, స్టార్చ్, ఎమల్సిఫయర్లు, స్టెబిలైజర్లు వంటి పదార్థాలను ఉపయోగిస్తారు. దీనిలో ఉండే పదార్థాల నాణ్యత, అధిక ప్రాసెసింగ్ కారణంగా దీర్ఘకాలికంగా ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతు న్నాయి. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇటీవల అనలాగ్ పనీర్‌కు సంబంధించి చర్యలు చేపట్టింది. ఆహార పదార్థాల కల్తీ, తప్పుదారి పట్టించే లేబులింగ్‌ను అరికట్టే ప్రయత్నాల్లో భాగంగా ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో దీనిపై నిషేధం అమలు చేసింది. సాధారణ పనీర్ 100 శాతం పాల ఆధారితంగా తయారవుతుండగా, అనలాగ్ పనీర్‌లో పాల ఘనపదార్థాలతోపాటు వెజిటబుల్ ఫ్యాట్స్, ఇతర సంకలిత పదార్థాలను ఉపయోగిస్తారు.

# 15వ వార్డులో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- **వార్డు ప్రజలకు 80 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు - కౌన్సిలర్**



**పరిగి, ఆగస్టు ( తెలంగాణ డైలి న్యూస్ ) :** 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో వేడుకలు ఘనంగా జరిగాయి. వార్డు కౌన్సిలర్ మీదిగడ్డ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయమైనవి. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ నియోజకవర్గ అభివృద్ధితో పాటు సమాజ హితం కోసం పాటుపడాలి. పరిగి పట్టణంలో 15వ వార్డు అభివృద్ధికి కౌన్సిలర్ శ్రీనివాస్ నిరంతరం శ్రమిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కొనియాడారు. ప్రతి ఒక్కరూ మహనీయుల అడుగుజాడల్లో నడవాలి - కొప్పుల అనిల్ రెడ్డి పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి పోరాడిన మహనీయుల అడుగుజాడల్లో మనమందరం నడవాలి. పరిగి నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం, ప్రాంతీయ అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని కొప్పుల అనిల్ రెడ్డి తెలిపారు.

**వార్డు ప్రజలకు 80 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు - కౌన్సిలర్**

80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 15వ వార్డు కౌన్సిలర్ మీదిగడ్డ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మా వార్డు ప్రజలందరికీ 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. వార్డులోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింత మెరుగైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, పరిగి మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, పట్టణ ప్రజలు మరియు వార్డు వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరిపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**వికారాబాద్, ఆగస్టు 16 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** పురపాలక సంఘం పదవ వార్డు పరిధిలోని అనంతగిరిపల్లి దాని పరిసర ప్రాంతాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. వికారాబాద్ పురపాలక సంఘ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ కార్మిక సంఘం అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా వార్డు కార్యాలయం, అంగన్వాడీ భవనం, రచ్చకట్ట, ఆలంపల్లి, సుభాష్ నగర్ కాలనీ, కుప్ప మసీదు ఆవరణ, కార్మిక రవాణా కేంద్రం కార్యాలయం మరియు బుడగ జంగం కాలనీ తదితర ప్రాంతాలలో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్క రించారు. ఈ వేడుకల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జై హింద్ నినాదాలతో దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ సమగ్రత మరియు అభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు కౌన్సిలర్ వినోద్ కుమార్, మాజీ కౌన్సిలర్లు మురళి, ఇక్బాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దోమ శ్రీధర్, కాలేద్, మిద్దె రాములు, వెంకటేష్, జగదీష్, కార్మిక సంఘం అధ్యక్షుడు నాగరాజు, నందు, శీను, నరసింహులు, సాయి, బాబా, బాగయ్య, శేఖర్, రాము, పవన్, కురువ శీను, ఇమ్రాన్, ప్రవీణ్ మనీ, చొల్లేటి ప్రవీణ్, నారాయణ, గిరిరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులు కన్న కలలను సాకారం చేద్దాం



- **స్వాతంత్ర్య వేడుకల్లో - మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి**

**పరిగి, ఆగస్టు 16 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** పరిగి పట్టణంలోని తన నివాసంలో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, అనంతరం మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ?ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన అమర వీరులు, మహనీయుల త్యాగాలు వర్ణనాతీతమని కొనియా డారు. వారి బలిదానాల పునాదులపైనే నేడు దేశ ప్రజలందరూ స్వేచ్ఛాయు తమైన జీవనాన్ని సాగిస్తున్నారని తెలిపారు. మహనీయులు కన్న కలలను సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ముందడుగు వేయా లని ఆయన పిలుపునిచ్చారు. దేశ సమగ్రతను, జాతీయ సమైక్యతను కాపాడుకుంటూ ముందుకు సాగడమే వారికి మనం అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

నియోజకవర్గ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభా కాంక్షలు తెలియ జేస్తూ, ప్రజల సంక్షేమం పరిగి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ఎల్లప్పుడూ శ్రమిస్తామని స్పష్టం చేశారు.


ఈ వేడుకల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి పల్లి లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పరిగి, ఆగస్టు 16 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** లక్ష్మీదేవిపల్లి గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ హన్మయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం సర్పంచ్ హన్మయ్య మాట్లాడు తూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, మన ఊరిని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుకుందామని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలందరికీ ఆయన స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే రోజ్‌మేరీ ఆయిల్ అధ్యయనంలో వెల్లడి



ప్రస్తుతం ఆరోగ్యంపై అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో సహజసిద్ధమైన మూలికలు, వాటి ప్రయోజనాలపై ఆసక్తి పెరుగుతోంది. వంటింట్లో సాధారణంగా ఉపయోగించే రోజ్‌మేరీ కూడా ఇప్పుడు ఆరోగ్య ప్రయోజనాల కారణంగా ప్రత్యేకంగా చర్చకు వస్తోంది. ఆయుష్ మంత్రిత్వ శాఖ రోజ్‌మేరీలో ఉన్న పలు ఔషధ గుణాలను ప్రస్తావిస్తూ, జ్ఞాపకశక్తి, మానసిక ఏకాగ్రతతోపాటు జుట్టు, తల చర్మ ఆరోగ్యానికి కూడా ఇది ఉపయోగపడుతుందని పేర్కొంది. అయితే రోజ్‌మేరీ, ముఖ్యంగా దాని ఎసెన్షియల్ ఆయిల్‌ను మోతాదుకు మించి లేదా సరైన విధానం లేకుండా ఉపయోగించడం వల్ల దుష్ప్రభావాలు కలిగే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించడం అవసరం. రోజ్‌మేరీని ఎప్పటి నుంచో జ్ఞాపకశక్తికి సంబంధించిన మూలికగా పరిగణిస్తున్నారు. రోజ్‌మేరీలో ఉండే సువాసనతో కూడిన కొన్ని క్రియాశీల సమ్మేళనాలు మెదడులోని నాడీ సంకేతాల ప్రసారానికి సహాయపడటంతోపాటు ఆక్సిడేటివ్ డ్యామేజ్ నుంచి నాడీ వ్యవస్థను రక్షించడంలో కీలకపాత్ర పోషిస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా 1,8-సినియోల్ అనే సమ్మేళనం రోజ్‌మేరీలో ఉండే ముఖ్యమైన క్రియాశీల పదార్థాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది.

**పెరిగిన మానసిక సామర్థ్యం..**

నార్తంబ్రియా యూనివర్సిటీ పరిశోధకులు నిర్వహించిన ఒక అధ్యయనంలో రోజ్‌మేరీ ఎసెన్షియల్ ఆయిల్ సువాసనకు గురైనవారిలో జ్ఞాపకాలను గుర్తించే వేగం, మానసిక లెక్కల సామర్థ్యం మెరుగ్గా ఉన్నట్లు గుర్తించారు. క్లినికల్ పరిశోధనలు సూచిస్తున్నాయి. తీసుకోవాలి.

# కండక్టర్ గోవింద్‌కు పురస్కారం

**మేడ్చల్ :** విధి నిర్వహణలో నిజాయితీని ప్రదర్శించిన మేడ్చల్ ఆర్టీసీ డిపో కండక్టర్‌కు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పురస్కారం లభించింది. ఇటీవల మేడ్చల్ డిపో బస్‌లో ప్రయాణిస్తూ ఒక ప్రయాణికుడు తన బ్యాగును మరిచిపోయాడు. ఆ బస్‌లో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న గోవింద్ బ్యాగును తెరిచి చూడగా రూ.2 లక్షల నగదుతో పాటు ఆపిల్ ల్యాప్‌టాప్ తదితర విలువైన వస్తువులు ఉన్నాయి. ఆ బ్యాగును డిపోకు తీసుకువచ్చి అధికారులకు అప్పగించారు. వారు ప్రయాణికుడిని గుర్తించి బ్యాగును అప్పగించారు.



నిజాయితీని గుర్తించిన కలెక్టర్ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేశారు

# రంగాపూర్ గ్రామంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పరిగి, ఆగస్టు 16 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా సర్పంచ్ కరణం మందాకిని అరవిందరావు గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ దేశంలోని ప్రతి పౌరుడి జీవితంలో నూతన ఉత్సాహం, చైతన్యం నింపి అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి కొత్త ఊపునివ్వాలని ఆకాంక్షించారు. శనివారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగాపూర్ గ్రామంలో పాఠశాలలో ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రజలను ఉద్దేశించి సర్పంచ్ కరణం మందాకిని అరవిందరావు మాట్లాడుతూ..దేశస్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన ఎందరో మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ, పరస్పర గౌరవం, దేశభక్తి విలువలను పెంపొందిస్తూ అసమానతలు లేని శాంతి, సౌభ్రాతృత్వాలతో బలమైన ప్రజాస్వామిక భారత దేశాన్ని నిర్మించడమే సమరయోధుల త్యాగాలకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. పౌరులందరికీ సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వంతో 80వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న ఈ శుభసందర్భంగా నవ భారత నిర్మాణం కోసం ప్రతి పౌరుడు కర్తవ్యనిష్టతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్‌తో పాటు పంచాయతీ సెక్రటరీ విశ్వ తేజ, ఏఈఓ కుమార్, ఉపసర్పంచ్ భాభ్య, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**నార్నూర్ :** ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, గాదిగూడ మండలంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.వేడుకల సందర్భంగా ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్లు జాడి రాజా లింగం, సత్యనారాయణ, ఎంపీడీవో లు పుల్లారావు, శ్రీనివాస్, ఎస్సైలు శ్రీ సాయి, రమ్య, సర్పంచ్ బానోత్ కావేరి, తోడసం రేణుక, ఉప సర్పంచ్ మహ్మద్ ఖురేషి, ప్రజా ప్రతినిధులు, హాయ్ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, నాయకులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టేక్మాల్‌లో జాతీయ జెండాకు అవమానం
## తలకిందులుగా ఎగుర వేసిన సర్పంచ్

**టేక్మాల్:** మండల కేంద్రమైన టేక్మాల్ ( గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో అపశృతి దొర్లింది. స్థానిక సర్పంచ్ సుధాకర్ జాతీయ జెండా ను తలకిందులుగా ఎగురవేయడం స్థానికంగా కలకలం రేపింది. స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా పంచాయతీ ఆవరణలో జెండా వందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో సర్పంచ్ సుధాకర్ జాతీయ జెండాను ఎగురవేసే సమయంలో కాషాయం కిందికి, ఆకుపచ్చ పైకి ఉండేలా తలకిందులుగా ఎగురవేశారు. ఈ దృశ్యాన్ని చూసిన ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు విస్మయానికి గురయ్యారు. పొరపాటును గమనించిన కొద్దిసేపటికే నిర్వాహకులు జెండాను దించి, సరైన క్రమంలో తిరిగి ఎగురవేశారు.



జాతీయ జెండా దేశ గౌరవానికి ప్రతీక అని, బాధ్యతయుతంగా వ్యవహారించాల్సిన విషయంలో నిర్లక్ష్యం తగదని స్థానికులు పేర్కొన్నారు.

### నెలాఖరులోగా మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పూర్తి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం:** రాజీవ్ లింక్ కెనాల్‌కు గోదావరి జలాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విడుదల చేశారు. అశ్వాపురం మండలం సీతారామ పంప్ హౌస్ వద్ద మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. మోటార్ స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగ్గా లేక పంటల సాగుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు.. సాగర్ ఆయకట్టుకు భరోసాగా మారిందన్నారు. మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నీళ్ల దగ్గర రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.రైతులు ఎవరూ కూడా దిగులు పడొద్దని.. మీ భూముల్లో పైపులైన్ వేసిన మరలా పూడ్చి ఇస్తామని మంత్రి చెప్పారు. యధావిధిగా మళ్లీ వ్యవసాయం చేసుకోవచ్చని అన్నారు. పినపాకకి నీళ్లు ఇవ్వకుండా ఖమ్మంకి తీసుకెళ్లటం బాధగా ఉందన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎవరు ఎటువంటి రాజకీయాలు చేసినా నెలాఖరుకు మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల నాగే శ్వరరావు స్పష్టం చేశారు.

# 26 మంది ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు అందజేసిన కేటీఆర్



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్‌లో పనిచేస్తున్న 26 మంది ఉద్యోగులను శాలువాలతో సత్కరించి, రూ. 5 లక్షల చొప్పున హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మన కేంద్రకార్యాలయంలో 26 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. దీంతోపాటు జిల్లా ఆఫీసుల్లో పనిచేసేవాళ్లకు నెక్ట్స్ ఇద్దాం. మా తమ్ముడు తలసాని సాయి కిరణ్ ఆలోచన ఇది. మనం ఏం చేద్దాం అని నేను, చంద్రశేఖర్ రెడ్డి ఆలోచిస్తున్నప్పుడు తమ్ముడు సాయి కిరణ్ అక్కడే ఉన్నాడు. అన్నా ఉద్యోగులకు మంచి బట్టలు పెట్టి, ఇన్సూరెన్స్ ఇస్తే బాగుంటదనే ఒక మంచి కార్యక్రమం గురించి చెప్పాడు.

నాకు చెప్పడమే కాకుండా ఈ కార్యక్రమానికి మొత్తం సూత్రధారిగా వ్యవహా రం చేశాడు. ఇంత మంచి గొప్ప కార్యక్ర మాన్ని చేపట్టాలని చెప్పిన సాయి కిరణ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు మహమూద్ అలీ, సత్యవతి రాథో డ్, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# చాక్‌పీస్‌పై జాతీయ జెండా అక్షరాలు



**ఓదెల(కరీంనగర్):** కరీంనగర్ జిల్లా ఓదెల మండలంలోని మడక గ్రామానికి చెందిన చిత్రకళ ఉపాధ్యాయుడు ఆడెపు రజనీకాంత్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చాక్‌పీస్‌పై 2.6 సెంటీమీటర్ల ఎత్తు, ఒక సెంటీమీటర్ వెడల్పు ఉన్న జాతీయ జెం డాను సుమారు మూడు గంటల పాటు శ్రమించి తయారు చేశారు. ఆరు మిల్లీమీటర్ల ఎత్తు, నాలుగు మిల్లీమీటర్ల వెడల్పు ఉన్న హ్యాపీ ఇండిపెండెన్స్ డే ఆంగ్ల అక్షరాలను సుమారు గంటపాటు తయారు చేశారు. 1.5 సెంటీమీటర్ల ఎత్తు ఉన్న నాలుగు జాతీయ పతాకాలను, చాక్ పీస్ ముక్కలతో ఐ లవ్ ఇండియా అనే అక్షరాలను సుమారు గంట న్నర పాటు శ్రమించి గుండు పిన్ను సాయ ంతో తయారుచేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.రజనీకాంత్ గతంలో తన సూక్ష్మ కళతో ప్రపంచంలోనే అతి చిన్న జాతీయ పతాకాన్ని నాలుగు మిల్లీ మీటర్ల ఎత్తుతో చెక్కి క్రెడెన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు సంపాదించాడు.

# రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలి
## మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



**నాగర్ కర్నూల్ :** రాజ్యాంగ హక్కులను ( కాపాడుకుంటే రాజ్యాంగం మనల్ని కాపాడుతుందని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ కార్యాల యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణా లను అర్పించిన మహానుభావులు ఆశలు, ఆశయాలకు అను గుణంగా భారత దేశ అభివృద్ధి పదంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. దేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు, అవకాశాలు ఉండాలని అసమానతలు లేని సమాజం నిర్మా ణం కావాలని డాక్టర్ బీఆర్ అంబే ద్కర్ రాజ్యాంగాన్ని అందించారని పేర్కొన్నారు.

పటిష్టమైన రాజ్యాంగం ఉన్నందువల్లనే భారతదేశం సమైక్యంగా, సమగ్రంగా భిన్నత్వంలో ఏకత్వంగా పురోగ మిస్తు ందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలో నిలిచిపోయిన రైతుబీమా
## నిన్నటితో ముగిసిన ప్రీమియం చెల్లింపు గడువు

**తెలంగాణ :**తెలంగాణలో రైతుబీమా పథకం అమలుపై అనిశ్చితి నెలకొంది. 2026--27 సంవత్సరానికి రైతుబీమా ప్రీమియం చెల్లించాల్సిన గడువు గురువారంతో ముగిసినా.. రాష్ట్ర ప్రభు త్వం ఇప్పటివరకు ప్రీమియం చెల్లించలేదు. దీంతో పథకం కొనసాగుతుందా లేదా అనే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది.అకాల మరణం చెందిన రైతు కుటుంబాలను ఆదు కునేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం 201 8లో రైతుబీమా పథకాన్ని ప్రారంభించింది. ఎల్ఐసీతో కలిసి ఈ పథకాన్ని అమలు చేస్తూ వస్తోంది. పథకం కింద రైతు మరణిస్తే వారి కుటుంబానికి రూ.5 లక్షల బీమా పరిహారం అందుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు 14న ప్రభుత్వం ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఇందుకోసం సుమారు రూ.1,400 కోట్ల వరకు వ్యయం అవుతోంది.ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 42.16 లక్షల మంది రైతులు రైతు బీమా పథకం పరిధిలో ఉన్నారు. ఇప్పటి వరకు రైతుల కుటుంబాలకు ఆపత్కాలంలో ఈ పథకం అండగా నిలిచింది. అయితే 2026--27 సంవత్సరానికి ప్రీమి యం చెల్లి ంపు జరగకపోవడంతో పథకం భవి ష్యత్తుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.రైతుబీమా ప్రీమియాన్ని ప్రభుత్వం వెంటనే చెల్లించి పథకాన్ని కొనసాగించాలని రైతులు కోరు తున్నారు. అనుకోని పరిస్థితుల్లో రైతు కుటు ంబానికి రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకం నిలిచిపోతే.. ఆ కుటు ంబాలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంద ని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం దీని పై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.




# స్వాతంత్ర్య దినోత్సవం నాడు అరెస్టుల పర్వం మంత్రి కోమటిరెడ్డి పర్యటనను అడ్డుకుంటారనే నెపంతో నిర్బంధం

**నల్లగొండ:** ప్రజాపాలనలో స్వాతంత్ర్య దినోత్సవం రోజున సైతం అరెస్టుల పర్వం కొనసాగుతోంది. నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్లు అందజేసే కార్యక్రమానికి హాజరుకానున్న నేపథ్యంలో.. ఆ పర్యటనను అడ్డుకుంటారనే నెపంతో సీపీఎం నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు పార్టీ కార్యాలయానికి వచ్చిన సమయంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు ఎండీ సలీం, ఔటరవీందర్‌లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సమయంలో పోలీసులు అడ్డుకునేందుకు పార్టీ నేతలు, కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, సీపీఎం కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి



ఉద్రిక్తంగా మారినప్పటికీ పోలీసులు బలవంతంగా నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో అధికార పార్టీ నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారని, అర్హులను తొలగించి తమ అనుచరులకు ఇళ్లు కేటాయిస్తున్నారని సీపీఎం నాయకులు ఆరోపించారు. ఈ అంశాన్ని ప్రశ్నిస్తారనే భయంతోనే తమ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారని పేర్కొన్నారు.

సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అరెస్టులను తీవ్రంగా ఖండించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున పార్టీ నాయకులను అక్రమంగా నిర్బంధించడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తున్నామని చెబుతూ.. ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఎం నాయకులను అరెస్టు చేయడం సరికాదన్నారు. ప్రజా సమస్యలపై తమ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

### స్నేహితుడి నంబర్‌తో మెసేజ్ ఓపెన్ చేయగానే రూ.4.15 లక్షలు మాయం

**జగిత్యాల:** జిల్లాలో సైబర్ మోసం కలకలం రేపుతోంది. స్నేహితుడి నంబర్‌తో వచ్చిన ఓ మెసేజ్‌ను ఓపెన్ చేసిన వెంటనే దాదాపు నాలుగు లక్షల నగదు మాయమవడం సంచ లనం సృష్టిస్తోంది. అశోక్ అనే వ్యక్తి వాట్సాప్‌నకు ఈ–చలాన్ మెసేజ్ వచ్చింది. స్నేహి తుడి నంబర్ నుంచి రావడంతో ఆ లింక్‌ను ఓపెన్ చేశాడు అశోక్. ఆ వెంటనే అతడి బ్యాంక్ ఖాతా నుంచి నగదు బదిలీ అయ్యి ంది. రెండుసార్లు దాదాపు రూ.4.15 లక్షల ను కేటుగాళ్లు దోచేశారు. ఒకసారి రూ.3.99 లక్షలు, మరోసారి రూ.15వేల చొప్పున సైబర్ నేరగాళ్లు కాజేశారు.లింక్ ఓపెన్ చేసిన వెంటనే ఖాతా నుంచి డబ్బులు మాయమవ డంతో బాధితుడు షాక్‌కు గురయ్యాడు. వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయి ంచాడు.

# విద్యార్థులకు యూనిఫామ్‌లు ఇయ్యలే
## స్వాతంత్ర్య వేడుకల్లో నిరుత్సాహంగా



**ఆదిలాబాద్:**కాంగ్రెస్ సర్కార్ పాఠశాల విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని.. అన్నీ ఉచితంగా అందిస్తామని చెప్పి రెండు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించలేదు. ఆర్భాటంగా ప్రకటన చేసినప్పటికీ చివరకు అత్యంత ప్రత్యేకమైన స్వాతంత్ర దినోత్సవం రోజుకైనా అందుతాయనుకున్న దుస్తులు అందలేదు. ప్రభుత్వం రెండు రోజుల కిందట విద్యార్థులకు షూలు మాత్రమే అందించింది.దీంతో విద్యార్థులు చేసేదేమీ లేక తమ తమ పాత దుస్తులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనాల్సి వచ్చింది. వేడుకలకు కొందరు పాత యూనిఫామ్‌తో వేడుకల్లో పాల్గొనగా.. మరికొందరు విద్యార్థులు మల్టీ కలర్ దుస్తులతో వచ్చారు. సాధారణంగా స్వాతంత్ర్య వేడుకల్లో విద్యార్థులు ఏకరూప దుస్తులతో, వివిధ వేశాధారణలో పాల్గొని ఉత్సహంతో కనబడుతారు. కానీ ప్రభుత్వం విద్యార్థులకు కేవలం షూలు మాత్రమే అందించి.. యూనిఫామ్‌లు మాత్రం అందించడంతో విద్యార్థులు కొత్త షూలు వేసుకొని పాత దుస్తులతో వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులు నిరుత్సాహంగా కనిపించడం ప్రభుత్వం నిర్లక్ష్యం ఎలా ఉందో చెప్పకనే చెబుతోంది. సమయానికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందక పోవడం, మల్టీ దుస్తులతో ఉండటంతో వారి తల్లిదండ్రులు ప్రభుత్వ తీరుపై మండి పడుతున్నారు. ఏనాడూ ఇలా యూనిఫామ్ లు లేక స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనలేదని విద్యార్థుల తల్లిదండ్రులు మండి పడుతున్నారు. రేవంత్ సర్కార్ హయాంలో విద్యాశాఖ పట్ల ఎలాంటి నిర్లక్ష్య వైఖరి అనుసరిస్తున్నారో తాజా ఘటన మరోసారి అద్దం పడుతోంది.

# ప్రజల అవసరాలే పరమావధిగా పాలన సాగిస్తున్నాం
## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం:** తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కాలయాపన చేసిందని విమర్శించారఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు



కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఈ మేంకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని భట్టి చెప్పుకొచ్చారు. విద్యా రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.మరోవైపు, అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రైతు భరోసాతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు.

## డివైడర్‌ను దాటి కారును ఢీకొట్టిన ఎస్‌యూవీ

# బోర్డర్ ఫోర్స్ అధికారి మృతి



**లక్నో:** ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) సీనియర్ అధికారి ప్రయాణించిన ఎస్‌యూవీ అదుపుతప్పింది. డివైడర్‌ను దాటి మరో లేన్‌లో వెళ్తున్న కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బోర్డర్ ఫోర్స్ అధికారి, డ్రైవర్ మరణించారు. మరికొందరు గాయపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని సహారన్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఐటీబీపీ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (డీఐజీ) పర్మిందర్ సింగ్ ఇటీవల మసూరీలో ఒక శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. హర్యానాలోని అంబాలాకు ఎస్‌యూవీలో ఆయన ప్రయాణమయ్యారు.కాగా, శనివారం ఉదయం 9.30 గంటల సమయంలో డెహ్రాడూన్-పంచకులా జాతీయ రహదారిపై ప్రయాణించిన ఆ ఎస్‌యూవీ అదుపుతప్పింది. ఉత్తంప్రదేశ్‌లోని సహారన్‌పూర్ జిల్లా ఝుబీరాన్ కట్ సమీపంలో డివైడర్‌ను ఢీకొట్టింది. అటువైపు రోడ్డులోకి ఆ వాహనం దూసుకెళ్లింది. హరిద్వార్ వైపు వెళ్తున్న స్విఫ్ట్ డిజైర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు రెండు వాహనాలు నుజ్జునుజ్జు అయ్యాయి. ఇరు వాహనాల్లో ఉన్నవారు వాటి లోపల చిక్కుకున్నారు. మరోవైపు ఈ ప్రమాదాన్ని గమనించిన స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు. రెండు వాహనాల్లో చిక్కుకున్న వారిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. అయితే ఐటీబీపీ డీఐజీ పర్మిందర్ సింగ్, ఆయన డ్రైవర్ రవి శంకర్ అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. గన్‌మ్యాన్ జైరామ్ చేతికి గాయం కావడంతో అతడికి చికిత్స అందిస్తున్నారు.

కాగా, స్విఫ్ట్ డిజైర్ కారులో ప్రయాణిస్తున్న 49 ఏళ్ల గురునానక్ సింగ్, 55 ఏళ్ల దేవేంద్ర కౌర్, 55 ఏళ్ల గుర్నామ్ సింగ్ ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడినట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఆ ముగ్గురూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నదని చెప్పారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## భారతదేశం ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది

## స్వాతంత్ర్య వేడుకల వేళ రష్యా అధ్యక్షుడి ప్రశంసలు




**రష్యా:** భారత్ సాధిస్తున్న ప్రగతిని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసించారు. ఆర్థిక, సామాజిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ అద్భుతమైన విజయాలు సాధిస్తోందని అన్నారు. ప్రపంచ వేదికపై భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీకి పుతిన్ శుభాకాంక్షలు తెలిపారు.భారత్, రష్యా దేశాల మధ్య సంబంధాలు ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాయని పుతిన్ చెప్పారు. ఐక్యరాజ్యసమితి, ఎస్‌సీఓ, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికల్లో రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. ఇరుదేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ భద్రత, స్థిరత్వానికి కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని అన్నారు.భారత అభివృద్ధి ప్రయాణానికి రష్యా అండగా ఉంటుందని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్ ముందుకు సాగుతున్న తీరును చూస్తే ప్రజల కలలన్నీ నెరవేరుతాయనే నమ్మకం ఉందన్నారు. రష్యా మద్దతు భవిష్యత్తులోనూ కొనసాగుతుందని స్పష్టంచేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి రష్యా వ్యోమగాములు ప్యోటర్ దుబ్రోవ్, అన్నా కికీనా, ఆంద్రే ఫెద్యాయెవ్ కూడా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## నిషేధంపై బార్ కౌన్సిల్ ఛైర్మన్ క్షమాపణ చెప్పాలి

## నల్సార్ స్టూడెంట్ బార్ కౌన్సిల్ డిమాండ్

నల్సార్ యూనివర్సిటీకి సంబంధించిన వివాదం కొనసాగుతోంది. తమను ఎన్‌రోల్ చేసుకోకుండా నిషేధం విధించిన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) ఛైర్‌పర్సన్ మనన్ కుమార్ మిశ్రాపై నల్సార్ విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మనన్ కుమార్ మిశ్రా తమకు క్షమాపణలు చెప్పాలని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్టూడెంట్ బార్ కౌన్సిల్ డిమాండ్ చేసింది. 2026లో నల్సార్ యూనివర్సిటీ పరిధిలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేసేందుకు యూనివర్సిటీ స్నాతకోత్సవం జరగాల్సి ఉంది. ఈ కార్యక్రమానికి సీజేఐ సూర్యకాంత్‌ను యూనివర్సిటీ పాలకవర్గం ముఖ్య అతిథిగా ఆహ్వానించింది.అయితే, ఈ నిర్ణయాన్ని నల్సార్ యూనివర్సిటీ విద్యార్థులు వ్యతిరేకించారు. ఇటీవల యువతపై సీజేఐ చేసిన వ్యాఖ్యలు, నీట్ విద్యార్థులపై దాడి విషయంలో ఆయన వ్యవహరించిన తీరును నిరసిస్తూ నల్సార్ విద్యార్థులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆయనను తమ యూనివర్సిటీ స్నాతకోత్సవానికి పిలవకూడదని కోరుతూ వందలాది మంది విద్యార్థులు సంతకాలు చేశారు. దీంతో ఈ కార్యక్రమం వాయిదా పడింది. ఈ నేపథ్యంలో సీజేఐకి వ్యతిరేకంగా నల్సార్ విద్యార్థులు తీసుకున్న నిర్ణయాన్ని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) తీవ్రంగా ఖండించింది. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీసీఐ ఛైర్మన్ మనన్ కుమార్ మిశ్రా కీలక నిర్ణయం తీసుకున్నారు. 2026, నల్సార్ యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ విద్యార్థుల్ని ఎన్‌రోల్ చేసుకోకుండా నిషేధం విధిస్తూ ఆదేశాలిచ్చారు.బార్ కౌన్సిల్ సభ్యులెవరూ ఆ విద్యార్థుల్ని చేర్చుకోకూడదని మనన్ కుమార్ ఆదేశించారు.




## స్కూల్‌లో పందిరి కూలి ఆరేళ్ల బాలుడు

## మృతి మరో ఇద్దరికి గాయాలు



**ఉత్తరప్రదేశ్:** స్వతంత్ర దిన వేడుకల సందర్భంగా ఒక స్కూల్‌లో విషాదం జరిగింది. ఒక సిమెంట్ పందిరి కూలడంతో ఆరేళ్ల బాలుడు మరణించాడు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన ఉత్తర ప్రదేశ్‌లోని సంభాల్ తహసీల్, అస్మోలి పోలీస్ స్టేషన్ పరిధి, మదాలా ఫతేపూర్ గ్రామంలో శనివారం ఉదయం 10.00 గంటలకు జరిగింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానికంగా ఉన్న అల్ హస్నైయిన్ పాఠశాలలో స్వతంత్ర దిన వేడుకలు సందడిగా సాగుతున్నాయి. ఈ వేడుకలకు విద్యార్థుల తోపాటు ఇతరులు హాజరయ్యారు.వేడుకలు జరుగుతుండగా, 10.00 గంటల సమయంలో అక్కడి మెయిన్ గేట్ సమీపంలో ఉన్న ఒక పందిరి ఉన్నట్లుండి కూలిపోయింది. ఈ ఘటనలో ఆ పందిరి కింద ఉన్న నిజాం అనే ఆరేళ్ల బాలుడు మరణించాడు. బాలుడితోపాటు పదకొండేళ్ల సైఫ్ అలీ, పదేళ్ల బాలుడు షైదానా గాయపడ్డారు. పందిరి కూలిన ఘటనలో మొదట ఈ ముగ్గురు శిథిలాల కింద కూరుకుపోయి, తీవ్రంగా గాయపడ్డారు. అక్కడున్న వారు వెంటనే స్పందించి, శిథిలాల్ని తొలగించారు. ముగ్గురిని వెంటనే దగ్గర్లోని ఆస్పత్రికి తరలించారు. అయితే, ఆస్పత్రికి తీసుకెళ్లేసరికి నిజాం అనే బాలుడు మరణించాడు. మరో ఇద్దరు బాలురు తీవ్రంగా గాయపడటంతో వారిని స్థానిక వైద్యులు మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలించాల్సిందిగా సూచించారు.

దీంతో ఇద్దరిని జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ప్రమాద స్థలికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. జిల్లా ఎస్పీ క్రిష్ణ కుమార్ బిష్ణోయ్, జిల్లా మెజిస్ట్రేట్ అంకిత్ ఖండేవాల్ సహా ఉన్నతాధికారులు ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకుని, పరిస్థితిని స్వయంగా అంచనా వేశారు.

# మహిళలను లక్ష్యంగా చేసుకుని ఆన్‌లైన్‌లో వేధింపులు 8 మంది అరెస్ట్

**గాంధీనగర్:** కొందరు వ్యక్తులు సోషల్ మీడియా ద్వారా మహిళలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. నకిలీ ప్రొఫైల్స్, అభ్యంతరకరమైన ఫొటోలు, వీడియోలు, సందేశాలతో వారిని వేధిస్తున్నారు. బాధిత మహిళల ఫిర్యాదులపై పోలీసులు స్పందించారు. రెండు రాష్ట్రాల్లో 8 మంది నిందితులను అరెస్ట్ చేశారు. సోషల్ మీడియా ద్వారా మహిళలను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతున్న ఫిర్యాదులను గుజరాత్‌లోని అహ్మదాబాద్ సైబర్ క్రైమ్ బ్రాంచ్ సీరియస్‌గా పరిగణించింది. మహిళా పోలీస్ అధికారుల నేతృత్వంలో 'సెక్యూర్ హర్ స్పేస్' అనే హ్యాష్‌ట్యాగ్‌తో కొత్తగా 'మిషన్ సైబర్ రక్షిత' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆన్‌లైన్ వేధింపులు, సైబర్‌స్టాకింగ్, నకిలీ ప్రొఫైల్స్ సృష్టించడం వంటి ఆరోపణలపై ప్రత్యేక బృందాలు జాతీయ స్థాయిలో దర్యాప్తు జరిపారు. గుజరాత్, రాజస్థాన్‌లోని వివిధ జిల్లాలకు చెందిన 8 మంది నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారుకాగా, ప్రధాన నిందితులలో ఒకడైన సురేష్ పూరి, సుమారు 300 మంది మహిళలను లక్ష్యంగా చేసుకుని వేధించినట్లు పోలీస్ అధికారి తెలిపారు.



ఆరు నెలల వ్యవధిలో 10 నకిలీ ఐడీలు సృష్టించాడని, నగ్న ఫొటోలు, అభ్యంతరకరమైన ఆడియో ఫైల్స్, అశ్లీల సందేశాలతో వారిని వేధించినట్లు ఆరోపించారు.

మరో నిందితుడైన కీయూర్ లక్కర్, పబ్లిక్ ప్రొఫైల్స్ ఉన్న మహిళల స్నేహితులను సంప్రదించడానికి మహిళలుగా నమ్మించే ఎనిమిది నకిలీ ప్రొఫైల్స్ సృష్టించాడని పోలీస్ అధికారి తెలిపారు. బెదిరింపుల కోసం డీప్‌ఫేక్ నగ్న ఫొటోలు సృష్టించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను నిందితులు ఉపయోగించినట్లు వివరించారు. ఇలాంటి నిందితులను గతంలో రాజస్థాన్, ఢిల్లీలో కూడా అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

## స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లలో అపశ్రుతి విద్యుతాఘాతంతో

## టీచర్ మృతి విద్యార్థులకు గాయాలు



**భువనేశ్వర్:** ఒక స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల సమయంలో విషాద సంఘటన జరిగింది. జెండా ఆవిష్కరణకు సంబంధించిన ఐరన్ పోల్‌కు విద్యుత్ వైర్ తగిలింది. దీంతో కరెంట్ షాక్‌తో టీచర్ మరణించగా, ముగ్గురు విద్యార్థులు గాయపడ్డారు. ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఒక ప్రైవేట్ స్కూల్‌కు చెందిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పీఈటీ) ప్రియబ్రత బెహెరా కొందరు విద్యార్థులతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. జెండా ఆవిష్కరణ స్టాండ్‌కు ఐరన్ పైపు అమర్చడానికి వారు ప్రయత్నిస్తున్నప్పుడు అనుకోకుండా పైనుంచి వెళ్తున్న విద్యుత్ లైన్‌కు అది తగిలింది. ఈ నేపథ్యంలో ఆ టీచర్, ముగ్గురు విద్యార్థులు విద్యుతాఘాతానికి గురయ్యారు.కాగా, వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే పీఈటీ ప్రియబ్రత బెహెరా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. విద్యుతాఘాతం వల్ల గాయపడిన ముగ్గురు విద్యార్థులకు చికిత్స అందిస్తున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**అతివేగంతో అదుపుతప్పిన స్కార్పియో రోడ్డు మీద నుంచి నదిలోకి దూసుకెళ్లి ఐదుగురు మృతి**



**జమ్మూ కాశ్మీర్:** జమ్మూకాశ్మీర్ లో ఘోర ప్రమాదం జరిగింది. అతివేగం కారణంగా ఒక స్కార్పియో అదుపుతప్పి నదిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఐదుగురు మరణించారు. మరికొందరు గాయపడ్డారు. ఈ ఘటన జమ్మూ కాశ్మీర్‌లోని, కిష్త్వార్ జిల్లా, దంగ్దారు సమీపంలోని యెన్వాన్ పరిధిలో శనివారం ఉదయం 10.30 గంటలకు జరిగింది. దచ్చాన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హరియాణా రిజిష్టర్డ్ మహీంద్రా స్కార్పియో వాహనం శనివారం ఉదయం కిష్త్వార్ జిల్లాలోని దంగ్దారు నుంచి సౌందర్ పట్టణానికి వెళ్తోంది.ఈ సమయంలో యెన్వాన దగ్గరకు రాగానే అతివేగం కారణంగా స్కార్పియో జారి, అదుపుతప్పింది. ఈ సమయంలో డ్రైవర్ వాహనాన్ని నియంత్రించలేక పోయాడు. దీంతో వాహనం నేరుగా వెళ్లి రోడ్డు పక్కన ప్రవహిస్తున్న చీనాబ్ నదిలోకి పడిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు, దచ్చాన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు ప్రారంభించారు. బాధితుల్ని రక్షించేందుకు ప్రయత్నించారు. వాలంటీర్లు కూడా సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో వాహనంలోని కొందరిని రక్షించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో బాధితులకు గాయాలయ్యాయి. వారిని వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. మరణించిన ఐదుగురికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాల వెలికితీత కొనసాగుతోంది. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని స్థానిక అధికారులు తెలిపారు. మరోవైపు ఈ ఘటనపై జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్ర మంత్రి, ఉధంపూర్ ఎంపీ జితేంద్ర సింగ్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ మేరకు ఎల్జీ సిన్హా ఎక్స్‌లో స్పందించారు. బాధితులకు తక్షణ సహాయం అందించాల్సిందిగా జిల్లా అధికారులను ఆదేశించినట్లు సిన్హా వివరించారు.

## మునుపెన్నడూ లేనంత బలంగా భారత్

## అమెరికా సంబంధాలు మార్కోరూబియో



**అమెరికా:** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో శుభాకాంక్షలు తెలిపారు. భారత్-అమెరికా సంబంధాలు మును పెన్నడూ లేన ంత బలంగా ఉన్నాయని పేర్కొన్నారు. అమె రికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని నరేం ద్ర మోదీ మధ్య ఉన్న వ్యక్తిగత సాన్నిహిత్యమే ఇందుకు కారణమని చెప్పారురక్షణ, ఇంధన భద్రత, కీలక ఖనిజాలు, కృత్రిమ మేధ, అంతరిక్షం, వాణిజ్య రంగాల్లో ఇరుదేశాల సహకా రం మరింత విస్తరిస్తోందని తెలిపారు. భారత్, అమెరికా ప్రజల మధ్య ఉన్న స్నేహం.. ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాదిగా నిలుస్తో ందని రూబియో పేర్కొన్నారు. ఈ భాగ స్వామ్యం కేవలం రెండు దేశాల ప్రయో జనాలకే పరిమితం కాదని, అంతకు మించి విస్తరించి ఉందని స్పష్టంచేశారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఢిల్లీతో పరస్పర సహకారానికి వాషింగ్టన్ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు.

## ఇండియాకు రానున్న బంగ్లాదేశ్ ప్రధాని

# వచ్చే వారంలోనే పర్యటన



**ఇండియా:** బంగ్లాదేశ్ ప్రధాని తారిక్ రహమాన్ ఇండియాకు రానున్నారు. ఈ నెలలోనే ఆయన ఇండియాలో పర్యటించబోతున్నారు. దీనికి సంబంధించిన వివరాల్ని బంగ్లాదేశ్‌కు చెందిన ఒక మీడియా సంస్థ వెల్లడించింది. మీడియా కథనం ప్రకారం.. బంగ్లాదేశ్ ప్రధాని తారిక్ రహమాన్ వచ్చే వారం ఇండియాలో పర్యటిస్తారు. ఆయన ఆగష్టు 20-25 తేదీల మధ్య ఇండియాలో పర్యటిస్తారు. వీటిలో కచ్చితమైన తేదీల్ని ఇంకా ఖరారు చేయాల్సి ఉంది.ఆగష్టు 20, 21 తేదీల్లో లేదా ఆగష్టు 21, 22 తేదీల్లో ఆయన పర్యటన ఉండొచ్చు. ఈ పర్యటనలో రహమాన్.. ప్రధాని మోదీతో కూడా భేటీ అయ్యే అవకాశం ఉంది. ఇటీవలి పరిణామాల నేపథ్యంలో ఇండియా-బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. బంగ్లాలో హిందువులపై దాడి విషయంలో ఆ దేశంపై ఇండియా ఆగ్రహంగా ఉంది. ఇదే సమయంలో తమ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఇండియా ఆశ్రయం ఇవ్వడంపై బంగ్లా వ్యతిరేకతతో ఉంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య సంబంధాల మెరుగు కోసం బంగ్లా ప్రధాని పర్యటన కీలక కానుంది. ఆయన పర్యటన సందర్భంగా ఇరు దేశాలకు సంబంధించిన అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరుగుతాయి.ప్రధానంగా షేక్ హసీనాను బంగ్లాదేశ్‌కు అప్పగించే అంశంపై రహమాన్ చర్చించే అవకాశం ఉంది. అయితే, పర్యటన షెడ్యూల్, ముఖ్యాంశాలు వంటివి ఇంకా ఖరారు కాలేదు. ఇక.. రహమాన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇండియాలో పర్యటించనుండటం ఇదే తొలిసారి. ప్రస్తుతం బంగ్లాదేశ్ తీవ్ర విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ విషయంలో సాయం చేయాల్సిందిగా ఇటీవలే బంగ్లా.. భారత్‌ను కోరింది.

## యుద్ధ నౌకలతో హర్మూజ్‌ను సొంతం చేసుకోలేరు

## ట్రంప్ వ్యాఖ్యలకు ఇరాన్ కౌంటర్



**అమెరికా:** హర్మూజ్ జలసంధి పై పూర్తి నియంత్రణ అమెరికా దేనని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ ఖండించింది. హర్మూజ్ జలసంధి ఎప్పటికీ తమ నియంత్రణలోనే ఉంటుందని, దానిని ఎవరూ ఆక్రమించుకోలేరని పేర్కొన్నది. హర్మూజ్‌ను మూసి ఉంచాలా.తెరవాలా. అనేది తమ నిర్ణ యంపై ఆధారపడి ఉంటుందని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్‌స్పష్టంచేశారు.యుద్ధ నౌకల మోహరింపు ద్వారా జలసంధిని స్వాధీనం చేసుకోలేరని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొ న్నారు. అగ్రరాజ్యం తన భ్రమలను విడిచి పెట్టి.. ఓటమిని అంగీకరించే వరకు హర్మూ జ్‌పై ఇరాన్ దిగ్బంధనాన్ని అమలు చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. తాము బెదిరింపులకు భయపడబోమని సైనిక ప్రదర్శనలకు లొంగబోమని స్పష్టంచేశారు. హర్మూజ్ ద్వారా నౌకలు స్వేచ్ఛగా ప్రయాణిస్తున్నాయని అమె రికా చెబుతున్న మాటల్లో నిజం లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు.గతంలో మాదిరిగానే జలసంధి పూర్తిగా తమ నియంత్రణలోనే ఉందన్నారు. తమ సాయుధ దళాల అనుమతి లేకుండా ఏ వాణిజ్య నౌక కూడా ఈ మార్గంలో ప్రయాణ ంచబోదని స్పష్టంచే శారు. హర్మూజ్ విషయం లో అమెరికా తప్పుడు అంచనాలు వేస్తోంద న్నారు. యుద్ధంలో ఇరాన్‌ను ఓడిస్తామని, ఆ దేశం ఓటమిని చవిచూసిన అనంతరం హర్మూజ్‌ను అమెరికా భూభాగంగా ప్రకటిస్తామని శనివారం జరిగిన మీడియా సమావేశంలో ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ వద్ద అణ్వాయుధ సామర్థ్యం ఉండడం ఎప్పటికైనా ప్రమాదమేనని అన్నారు. అందుకే దానిని నాశనం నికి దిగినట్లు వెల్లడించారు.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.